“ఒకవేళ ఆదము సంతానానికి రెండు లోయల నిండా సంపద ఉన్నా, అతను మూడవ లోయను కోరుకుంటాడు

అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఒకవేళ ఆదము సంతానానికి రెండు లోయల నిండా సంపద ఉన్నా, అతను మూడవ లోయను కోరుకుంటాడు. ఆదము సంతానం యొక్క కడుపును ధూళి (మట్టి) తప్ప మరేమీ నింపదు, మరియు అల్లాహ్ పశ్చాత్తాపపడేవారి పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఒక మానవుడికి బంగారంతో నిండిన లోయ ఉంటే, అతనిలో సహజంగా ఉండే దురాశ కారణంగా, అతను మరో రెండు లోయలు కావాలని కోరుకుంటాడు. అతను చనిపోయే వరకు మరియు అతని కడుపు అతని సమాధి దుమ్ముతో నిండిపోయే వరకు ఈ ప్రపంచం కోసం దురాశ పడుతూనే ఉంటాడు.

http://sunnah.global/hadeeth/te/show/4963